RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:69 SATURDAY,JULY 8,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :69 శనివారం, జూలై 8, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జన్మహక్కు పౌరసత్వంపై ట్రంప్ మరో కొరడా..



- జన్మహక్కు పౌరసత్వంపై ట్రంప్ రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం
- నిర్దిష్ట పరిస్థితుల్లో వలస తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు పౌరసత్వం నిరాకరణ

2

## ఏఐతో కొత్త వైరస్ సృష్టించిన శాస్త్రవేత్తలు..



- ఇవి బ్యాక్టీరియాపై మాత్రమే దాడి చేస్తాయి
- ఈవో-1, ఈవో-2 మోడళ్లతో డీఎన్ఏ
- కొన్ని వైరస్‌లు ఈ.కోలైపై మెరుగైన ఫలితాలు
- యాంటీబయోటిక్ నిరోధక బ్యాక్టీరియాపై కొత్త ఆశలు

2

## తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదు బీజేపీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికలపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2లో

# వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం

### ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం

-పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి

-యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు





తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన 2లో

## శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉప ముఖ్యమంత్రి భట్టికి ఘన స్వాగతం



భారత కాన్సులేట్‌లో 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య : అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో భారత కాన్సుల్ జనరల్ డా. శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ



జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ

నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు

రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

2



## భయపడొద్దు, నేనున్నాను

- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

తెలంగాణ పత్రిక: ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని మిగతా2లో

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### చేనేత రంగానికి రూ.980 కోట్లు విడుదల: మంత్రి తుమ్మల

పీపుల్స్ ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల

రైతన్నకు, నేతన్నకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి

తెలంగాణ పత్రిక :చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. 2లో



## రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

రోడ్ల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై ఉన్నత స్థాయి సమీక్ష

కాంట్రాక్టర్ ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలన్న కోమటిరెడ్డి

తెలంగాణ పత్రిక: రోడ్డు పనులు చేపట్టే చిన్న కాంట్రాక్టర్లపై మైనింగ్ శాఖ అధికారులు పది రెట్ల వరకు అతిగా పెనాల్టీలు విధించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, 2లో

## 'యాక్సిడెంట్‌లా కనిపించేలా చంపెయ్'..

- హత్య చేసేందుకు భార్య కుట్ర పన్నిందని ఆరోపిస్తూ పోలీసులకు భర్త ఫిర్యాదు
- భార్య మొబైల్‌లో చాటింగ్ ద్వారా బయటపడిందని ఆరోపణ
- మహబూబాబాద్ జిల్లా దోర్నకల్‌లో ఘటన
- చాటింగ్ స్క్రీన్‌షాట్లను పోలీసులకు సమర్పించిన బాధితుడు
- దోర్నకల్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు
- కేసును ఖమ్మం రూరల్ పోలీసులకు బదిలీ



2



### కలిసొస్తున్న కమలం నేతలు

## తెలంగాణలో అధికారం కోసం బీజేపీ వ్యూహం మారిందా.?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది..అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది.తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది.. అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో మిగతా2లో

# వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం..

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుం డాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

## రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

రోడ్డు పనులు చేపట్టే చిన్న కాంట్రాక్టర్లపై మైనింగ్ శాఖ అధికారులు పది రెట్ల వరకు అతిగా పెనాల్టీలు విధించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సచివాలయంలో రహదారుల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో వారు మాట్లాడారు. రూ.5 కోట్ల విలువైన అంశానికి ఏకంగా రూ.54 కోట్లు పెనాల్టీ విధించడం అత్యంత దారుణమని, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్‌ను కోమటిరెడ్డి కోరారు. అక్రమ మైనింగ్ చేసేవారిని వదిలేసి, రోడ్ల పనులు చేసే అమాయక కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రులు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హ్యామ్ మోడల్ రోడ్ల పనులను వేగవంతం చేసి, 2028 నాటికి రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించడమే లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మెటల్ పర్మిషన్ల పేరుతో వేధించవద్దని, కాంట్రాక్టర్ల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని మైనింగ్ శాఖ అధికారులను మంత్రి వివేక్ ఆదేశించారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

భారతీయ సంస్కృతికి, వారసత్వానికి చేనేత ప్రతీక అని, గద్వాల, పోచంపల్లి, నారాయణపేట వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహి ంచాలని ఆయన పిలుపుని చ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమాన ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి తెలిపారు. చేనేత రంగానికి ఇప్పటివరకు రూ.980 కోట్లు విడుదల చేశామని, అందులో చేనేత రుణమాఫీ కింద రూ.49.27 కోట్లు మంజూరు చేశామని వెల్లడిం చారు. 'నేతన్న భరోసా' ద్వారా ఏడాదికి రూ.18,000 ఆర్థిక సాయం, 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ఐఐహెచ్‌టీ ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తామని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# జన్మహక్కు పౌరసత్వంపై ట్రంప్ మరో కొరడా..

అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉప ముఖ్యమంత్రి భట్టికి ఘన స్వాగతం

అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో భారత కాన్సుల్ జనరల్ డా. శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక భారతీయ సంఘాల ప్రతినిధులు,



ప్రవాస భారతీయులు పరస్పరం ఆత్మీయంగా మమేకమయ్యారు. ప్రవాస భారతీయులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి వారి అభిప్రాయాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర ఎంతో కీలకమని, రాష్ట్రంతో వారి అనుబంధం మరింత బలోపేతం కావాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ప్రవాస భారతీయులు కూడా రాష్ట్ర అభివృద్ధికి తమవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు, ప్రవాస తెలంగాణ ప్రజలు, భారతీయ సంఘాల ప్రతినిధుల మధ్య పరస్పర సంబంధాలు మరింత బలపడినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# తెలంగాణలో అధికారం కోసం బీజేపీ వ్యూహం మారిందా.?

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది..అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది.తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది..అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో జాతీయ నేతలు సునీల్ బన్సాల్, అభయ్ పాటిల్ తోపాటు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతున్నారు.ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిస్థితులపై సమగ్ర సమీక్ష జరగనుంది. ఇటీవల కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షుల నియామకాలు జరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ విస్తరణపై జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జూన్ నెలలో నితిన్ నవీన్ తెలంగాణ పర్యటన తరువాత రాష్ట్ర నాయకత్వం చేపట్టిన కార్యక్రమాలు.. రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, సంస్థాగత అంశాలు, క్షేత్ర స్థాయి నివేదికలపై సమీక్ష జరగనుంది. పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించి జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేయనుంది. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ మరింత దూకుడు పెంచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**పార్టీలో మొదలైన ఐక్యత రాగం..!**

తెలంగాణలో అధికారం సాధించాలంటే మొదట నేతల మధ్య ఐక్యత అవసరం. ఆ దిశగా ప్రస్తుత పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. వరుసగా కేంద్రమంత్రులను కలిసి తెలంగాణ అంశాలపై విజ్ఞాపనలు ఇవ్వడం.. పార్లమెంట్ ఆవరణలో గ్రూప్ ఫోటోలు దిగడం ,కలిసి పనిచేయడం మొదలైంది. కేంద్రమంత్రి బండి సంజయ్ -- ఈటల రాజేందర్ మధ్య సమన్వయం వంటి పరిణామాలు జరిగాయి. బండి సంజయ్ బీజేపీ ఎంపీలతో వరుసగా విందు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న దిశగా మొదట పార్టీ ఐక్యంగా బలంగా ఉంటే ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవచ్చన్న పంథాలో బిజెపి నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.

## తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదు బీజేపీ

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికలపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ నాయకత్వం స్పష్టమైన దిశా నిర్దేశం చేసింది రాష్ట్రంలోని మొత్తం తొమ్మిది వందల ముప్పై ఏడు మండలాల్లో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు ఇప్పటికే ఆరు వందల ముప్పై ఏడు నుంచి ఆరు వందల అరవై మండలాల్లో పార్టీ బలంగా పనిచేస్తుండగా మిగిలిన మండ లాల్లోనూ సక్రియంగా పనిచేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు పార్టీలో అభ్యర్థుల కొరత ఎక్కడా లేదని గతంలో నూట తొమ్మిది నియోజకవర్గాల్లో పోటీ చేసిన అనుభవం తమకు ఉందని స్పష్టం చేశారు డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుంది జనసేనతో గానీ మరే ఇతర పార్టీతో గానీ తెలంగాణలో ఎలాంటి పొత్తు ఉండదు జాతీయ స్థాయిలో ఎన్డీయే వేరు కానీ రాష్ట్రంలో మాత్రం బీజేపీ ఒంటరి పోరే పార్టీలో పాత కొత్త నాయకులు అనే వ్యత్యాసం మీడియా సృష్టించిందేనని బీజేపీలో చేరిన ప్రతి ఒక్కరూ ఆ క్షణం నుంచే పార్టీ కార్యకర్త అని స్పష్టం చేశారు చిన్నపాటి అభిప్రాయభేదాలు మినహా పార్టీలో ఎలాంటి తీవ్ర విభేదాలు లేవని అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని నాయకులు తేల్చిచెప్పారు.

## ఏఐతో కొత్త వైరస్ సృష్టించిన శాస్త్రవేత్తలు..

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఆర్క్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలు కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో ప్రకృతిలో లేని కొత్త వైరస్‌లను రూపొందించారు. వాటిలో 16 వైరస్‌లు ప్రయోగశాలలో విజయవంతంగా పనిచేశాయి. ఇవి మనుషులు, జంతువులు, మొక్కలకు హాని చేయవు. బ్యాక్టీరియాపై మాత్రమే దాడి చేస్తాయి. ఈ పరిశోధన సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. ఈ వైరస్‌లను రూపొందించేందుకు శాస్త్రవేత్తలు ఈవో-1, ఈవో-2 పేర్లతో ఉన్న ఏఐ మోడళ్లను ఉపయోగించారు. చాట్‌జీపీటీ పదాలను అంచనా వేసినట్లు, ఈ మోడళ్లు డీఎన్ఏలో వచ్చే అక్షరాల క్రమాన్ని అంచనా వేస్తాయి. లక్షలాది జన్యు సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత పూర్తిగా కొత్త వైరస్‌ల నమూనాలను రూపొందించాయి. ఏఐ రూపొందించిన లక్షల నమూనాల్లో దాదాపు 300ను ఎంపిక చేసి ప్రయోగశాలలో తయారు చేశారు. వాటిని బ్యాక్టీరియాలో పరీక్షించగా 16 వైరస్‌లు విజయవంతంగా పనిచేశాయి. వాటిలో కొన్ని సహజంగా ఉండే వైరస్‌ల కంటే వేగంగా పెరిగాయి. మరికొన్ని సహజ వైరస్‌లకు నిరోధక శక్తిని పెంచుకున్న ఈ.కోలై బ్యాక్టీరియాను కూడా సమర్థంగా నాశనం చేశాయి.

## భయపడొద్దు, నేనున్నాను

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'యాక్సిడెంట్‌లా కనిపించేలా చంపెయ్'..

తన జీవిత భాగస్వామే తన ప్రాణాలకు ముప్పుగా మారిందని ఓ భర్త చేసిన ఫిర్యాదు మహబూబాబాద్ జిల్లాలో కలకలం రేపింది. భార్య మొబైల్‌లో కనిపించిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సందేశాలు చూసిన తర్వాత తనను హత్య చేయించే కుట్ర నడుస్తోందని అనుమానించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. అతను అందించిన చాటింగ్ వివరాల ఆధారంగా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన గాదె రాజేశ్వరరావు ప్రస్తుతం ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు. 2016లో సూర్యాపేట జిల్లా రాఘవాపురానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నెల 27న మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్లిన సమయంలో భార్య మరో వ్యక్తితో చనువుగా ఉండటాన్ని గమనించినట్లు రాజేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై పెద్దల సమక్షంలో మాట్లాడాలని నిర్ణయించి మరుసటి రోజు తన అన్నను తీసుకొచ్చేందుకు వెళ్లాడు. భార్యతో కనిపించిన వ్యక్తి ఆ సమయంలో తనను వెంబడించినట్లు గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేయగా అతను తప్పించుకుని వెళ్లిపోయాడని తెలిపాడు. అనుమానం మరింత పెరగడంతో భార్య మొబైల్‌ను పరిశీలించానని, అందులో ఉన్న చాటింగ్ చూసి షాక్‌కు గురయ్యానని రాజేశ్వరరావు చెప్పాడు. ఇంట్లో చంపొద్దని, బయట యాక్సిడెంట్‌గా కనిపించేలా హత్య చేయాలని భార్య, ఆమెకు పరిచయం ఉన్న పురిమెట్ల సైదులుకు పలుమార్లు మెసేజ్‌లు పంపినట్లు ఆరోపించాడు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో జరిగిన సంభాషణల స్క్రీన్‌షాట్లను కూడా పోలీసులకు సమర్పించాడు. భార్య, ఆమెతో సన్నిహితంగా ఉన్న వ్యక్తి కలిసి తనను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ ఈ నెల 1న డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. తాజాగా బాధితుడు ఖమ్మం రూరల్ పోలీసులను మరోసారి కలిసి పూర్తి వివరాలు అందించాడు. ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

# తల్లి పాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ

**-సిద్ధన్నపేటలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ.. సదస్సు**

**నంగునూరు, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):**

శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో కీలకమని సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో శుక్రవారం తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు అందించాల్సిన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. బిడ్డ ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. సమాజం భాగస్వామ్యంతోనే చైతన్యం శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయమైన ఆరోగ్య సమాచారాన్ని ప్రజలకు చేర వేయడంలో ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు




తల్లిపాలు అందించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

**తల్లిపాలు శిశువుకు మొదటి టీకా**

నవజాత శిశువుకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకులు(ఎంపీహెచ్ఏ) సరస్వతి చెప్పారు. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా ఉంటాయని వివరించారు. ముఖ్యంగా బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వాటిని తప్పనిసరిగా అందించాలని చెప్పారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని తెలిపారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి తెలిపారు. తల్లిపాలు అందించడం వల్ల తల్లీ బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. తల్లికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

**ర్యాలీతో అవగాహన**

తల్లి పాల ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. "తల్లిపాలే బిడ్డకు తొలి ఆహారం", "తల్లిపాలతో ఆరోగ్యవంతమైన బాల్యం" వంటి సందేశాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి, వార్డు సభ్యులు రాజు, డాకూరి రాజిరెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కత్తుల భవాని, కాచగోని లావణ్య, ఆశా కార్యకర్తలు చంద్రకళ, మమత గ్రామస్థులు ఉడుతల దుర్గయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

**ఆరోగ్యవంతమైన తరానికి బలమైన పునాది**

బిడ్డ జీవితంలో తొలి దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలో సరైన పోషకాహారం, తల్లిపాలు, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. తల్లి పాలపై అవగాహనను కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి గ్రామంలో నిరంతరం కొనసాగించాలని కోరారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మాజీ సైనికునికి సన్మానం

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 7**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా, త్రివిధ దళాల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన మాజీ సైనికుడు దూరిశెట్టి కిరణ్ కుమార్ ని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత సైనికులు చేస్తున్న త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. జగిత్యాల పట్టణానికి



చెందిన దూరిశెట్టి కిరణ్ కుమార్ భారత త్రివిధ దళాల్లో సుమారు 19 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో దేశ రక్షణ కోసం ధైర్యంగా పోరాడుతూ తీవ్రంగా గాయపడి, తన ఎడమ కన్నును కోల్పోయినా కూడా దేశ సేవ పట్ల అంకితభావంతో విధులు నిర్వర్తించడం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఇటువంటి వీర జవాన్ల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి త్యాగం యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, ఆముదరాజు, గదాసు రాజేందర్, పవన్ సింగ్, జున్ను సంతోష్, సిరిపురం శ్రీనివాస్,ముద్దం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువత వ్యాపార బాట

**-సిద్దిపేట జిల్లా టీఐసీసీఐ సమన్వయకర్తగా బుక్యా బిక్షపతి**
**-ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై అవగాహన..**
**-గిజన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవడమే లక్ష్యం**

**నంగునూరు, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):**

గిరిజన యువతను పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించేందుకు ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఐసీసీఐ) తెలంగాణ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. సిద్దిపేట జిల్లా సమన్వయకర్తగా భూక్యా బిక్షపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ విభాగం అధ్యక్షుడు డా.శ్రీనివాస నాయక్ ధరావత్ శుక్రవారం నియామక పత్రం అందించారు. జిల్లాలో గిరిజన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలకు మార్గదర్శకత్వం అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయనున్నారు. గిరిజన యువతలో వ్యాపార రంగంపై ఆసక్తిని పెంచడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి ప్రోత్సహించడం, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించడం బిక్షపతి ప్రధాన బాధ్యతలుగా ఉండనున్నాయి. ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్న గిరిజనులకు అవసరమైన సహకారం అందించి, వారి వ్యాపారాలను మరింత విస్తరించేందుకు తోడ్పడనున్నారు.



**యువతకు ప్రోత్సాహం**

గిరిజన ప్రాంతాల్లో ప్రతిభ, నైపుణ్యం ఉన్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం, ఆర్థిక సహకారం లేక అనేక మంది యువత వ్యాపార రంగంలోకి అడుగు పెట్టలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో టీఐసీసీఐ ద్వారా వారికి అవసరమైన సమాచారం, శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా యువతకు అవగాహన కల్పించడంతో పాటు, మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునేలా సహకరించనున్నారు. మరిన్ని కార్యక్రమాలు ఈ సందర్భంగా టీఐసీసీఐ తెలంగాణ విభాగం అధ్యక్షులు డా. శ్రీనివాస్ నాయక్ ధరావత్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు టీఐసీసీఐ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యాపార రంగంలోకి రావాలనుకునే గిరిజన యువతకు అవసరమైన మార్గదర్శకత్వం,



Dr.Srinivas Dharavath
President
Telangana - Chapter

ticci
Tribal Indian Chamber of Commerce and Industry

Date:07/08/2026

To,
Mr.Bukya Bikshapathi
HNo:1-10/16, Nangunoor,
Baddipadaga,
Siddipeta .District,
Cell: 9666098824
E-mail:bikshujp@gmail.com

Appointment Letter

Dear Mr. Bukya Bikshapathi,

In continuation with the discussions, we had several times and your keen interest and passion to contribute time for empowering the tribal entrepreneurs and growth of and TICCI, (Tribal Indian Chamber of Commerce and Industry) we are very glad to inform you that you have all the qualities and abilities to serve for the good cause of Tribal entrepreneurship.

Hence, you are appointed as District Co- Ordinator Siddipet -Telangana Chapter, with immediate effect and looking forward for your association with us and wishing you all the best.

This offer is the following terms and conditions:

- Your position in the organization is the non-Employment basis where you will not get and salary or monetary benefits from the organization for your service. Your service in the organization will be governed by the rules and regulations in force from time to time.
- You can devote as much time as you wish for the Tribal welfare and organization growth.
- In case you want to add some tribal welfare activities on behalf of TICCI, you have to take written approval from organization. Without such approval you will not be able to perform the activities behalf of organization.
- You will not use name of organization (TICCI) in any manner (For Example: advertisement/media and etc.) unless you get written approval from management to do so.

Cont...

D.Sreenu

TICCI Telangana Chapter

...ngana Off: #8-15, Above Nanshing Store, 3rd floor, Opp.: Hotel Sitara Grand, LB Nagar X Road, Hyderabad -500070.
+91 9903915566, 9963955505 president.ticcitelangana@gmail.com www.ticciindia.org

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. బుక్యా బిక్షపతి నాయకత్వంలో సిద్దిపేట జిల్లాలో టీఐసీసీఐ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువత ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తుందని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ముధోల్:ఆగస్టు07(తెలంగాణ పత్రిక):**

మండలంలోని ముద్గల్ గ్రామానికి చెందిన రైతు కోర్ల సాయిలుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి పిప్రి గ్రామ శివారులో ఎద్దు మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానించిన ఎర్తింగ్ తీగను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యుత్ శాఖ నిబంధనల మేరకు బాధిత రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతిచెందిన ఎద్దు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని



రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు.

# సముద్రాల మొగిలి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**-అకాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**



**ఆత్మకూరు, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలానికి చెందిన వరంగల్ వాయిస్ రిపోర్టర్ సముద్రాల విజేందర్ తండ్రి సముద్రాల మొగిలి అకాలంగ మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు సముద్రాల విజేందర్‌తో పాటు కుటుంబ సభ్యులను కలిసి మొగిలి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మొగిలి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. సముద్రాల మొగిలి కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న నాగుర్ల వెంకటేశ్వర్లు, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. గుర్ల వెంకటేశ్వర్లతో పాటు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) మాజీ చైర్మన్ మర్రి యాదవ్‌రెడ్డి, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు చిరంజీవి (బాబూమియా), స్వామి తదితరులు సముద్రాల మొగిలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల లో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా విద్యార్థులు ఉపాధ్యాయులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఏడవ తరగతి విద్యార్థుల పోతురాజు వేషధారణ అందరినీ ఆకట్టుకుంది పాఠశాల ప్రాంగణం లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు బోనాల పండగ విశిష్టతను వివరిస్తూ పాటలు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి ఇట్టి కార్యక్రమంలో దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి జగదాంబతండ సర్పంచ్ రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీలత, ఉపాధ్యాయులు సుమలత, బాబుజాన్ శ్రీనివాస్, అలనాజ్ అంజుమ్, చంద్రశేఖర్, రేణుక, అబ్దుల్ రవూఫ్, సుహాసిని తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను ప్రతిబింబించేలా గోరింటాకు పండుగ



**ముధోల్:07ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో సాంప్రదాయాలను ప్రతిబింబించేలా గోరింటాకు సంబ రాలను విద్యార్థులు, ఉపాధ్యాయు లు ఘనంగా జరుపుకున్నారు. శుక్ర వారం ఆషాడమాసం పురస్కరిచు కొని పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కనొక్కరు గోరిం టాకు పెట్టుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడు తూ..విద్యాబోధనతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు పండు గలు ప్రాముఖ్యతను తెలూసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికత పెరుగుతున్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవంగా బోనాల ఉత్సవం

**-బోనాలు మన సంస్కృతికి ప్రతీక: డైరెక్టర్ అరవింద్ రెడ్డి**

తానూర్:07ఆగస్టు(తెలంగాణ పత్రిక)






మండలకేంద్రంలో వాగ్దేవి విద్యా నికేతన్ పాఠశాలలో బోనాల పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆ ధ్వర్యంలో విద్యార్థులు అమ్మవారి ప్రతిమని అలంక రించారు. విద్యా ర్థులు, సంప్రదాయ దుస్తుల్లో బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పి ంచారు. చిన్నారుల, విద్యా ర్థుల, అమ్మవారు, పోతరాజుల వేషధా రణల్లో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అవి నాష్, ప్రిన్సిపల్ ఉషాకిర ణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక



రాయికల్ మండల ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):

సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే కంటి వైద్య శిబిరం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 127 మందికి కంటి పరీక్షలు చేయగా 54మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 3549 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, టెక్నీషియన్ ప్రభాకర్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్,కట్ల నర్సయ్య,కుర్మ సుదర్శన్ రెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,గంట్యాల ప్రవీణ్,మండలోజు శ్రీనివాస్,ఏలిగేటి అనిల్,వాసం రాజేందర్,పులి రమేష్, అశోక్, సత్యనారాయణ, గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కార గ్రహీత కు సన్మానం

రాయికల్ మండల ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తెలుగు పండితులు, రచయిత, చెరుకు మహేశ్వర శర్మ ఇటీవల జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఆంధ్రభవన్ లో కేంద్ర ఉక్కు గనులు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పార్లమెంటు సభ్యులు బీద మస్తాన్ రావు,కె లక్ష్మణ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరుల చేతులమీదుగా 'జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభ పురస్కారం'బి అందుకున్నారు .అవార్డు అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను శుక్రవారం రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేని మురళి సభ్యులు మచ్చ శేఖర్, ఆదిరెడ్డి, సుదర్శన్ రెడ్డి,కట్ల నర్సయ్య పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ ఎ.పద్మ, యం.డి.రాజమహ్మద్, బి.శాంతయ్య సి.ఆర్పి కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలల్లో ఘనంగా బోనాల ఉత్సవం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 7





తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకొని ఈనెల 9న జరిగే బోనాలను ముందస్తుగా త్రివేణి పాఠ శాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. త్రివేణి - కృష్ణవేణి సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ బోనాలు పండుగ విశిష్టత తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ బోనాల పండగ ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ జానపద కళలు, సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొని బోనాల పండుగను ఆనందోత్స వాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని త్రివేణిబి కృష్ణవేణి సంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ,ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా అవసరాలే ప్రాధాన్యం.. అభివృద్ధి పనులకు శ్రీకారం

తెలంగాణ పత్రిక దమ్మపేట/ ఆగస్టు 7





ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పార్కలగండి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబాల కలను ప్రభుత్వం సాకారం చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం దమ్మపేట ఎంఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని చెప్పారు. అలాగే మహిళా శక్తి క్యాంటీన్, మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. వనమహోత్సవంలో భాగంగా పలు చోట్ల మొక్కలు నాటిన ఎమ్మెల్యే, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షి ంచడం కూడా సమాజ బాధ్యతేనని అన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమాల్లో దమ్మపేట ట్రైనీ కలెక్టర్ (ఎంఆర్వో) ఎం. మురళి, స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, అధికా రులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృతధార

**-నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య**

**-నంగునూరులో తల్లిపాలపై అవగాహన**

నంగునూరు, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):





తల్లిపాలు శిశువుకు అమృత ధార వంటివని నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి సనాదుల బాలపోచయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిశు వుకు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించాలని, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని సిబ్బంది సూచించారు. ఆరు నెలలు నిండిన తర్వాత పిల్లలకు తగిన అనుబంధ ఆహారాన్ని ప్రారంభించి, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని తల్లులకు వివరించారు.తల్లులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నెలా పిల్లల బరువు, ఎత్తును నమోదు చేయించి వారి ఎదుగుదలను పరిశీలించాలని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు పూర్తి చేసుకున్న చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తల్లులకు శిశువులకు అందించాల్సిన అనుబంధ ఆహారం, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, వార్డు సభ్యులు స్వప్న, అఖిల, గ్రామ పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, అంగన్ వాడీ టీచర్లు తోట పద్మ, గాజర్ల ఇందిర, విమల, ఎస్.లక్ష్మి, ఎం.లక్ష్మి, రాజ మల్లవ్వ, సీఆర్పీ శిరీష, పలువురు తల్లులు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# చేనేత కళ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-నంగునూరులో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**

నంగునూరు, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):



చేనేత రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని నంగునూరు పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. తరతరాలుగా తమ నైపుణ్యంతో అద్భుతమైన వస్త్రాలను తయారు చేస్తూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న చేనేత కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు, పద్మశాలి సమాజం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాపుకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చేనేత రంగం ప్రాధాన్యత, చేనేత కార్మికుల సమస్యలు, వారి సంక్షేమంపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా పద్మశాలి సమాజం నాయకులు మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం, ప్రజలు, యువత సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కళను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చేనేత రంగంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి చేనేత రంగం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా కార్మికులకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఆరగొండ శశికుమార్, కార్యవర్గ సభ్యులు పోతన వినోద్, దాసరి రవికుమార్, రచ్చ సిద్దు, సాదుల పవన్ కుమార్, వేముల రాజమౌళి, సంఘం పెద్దలు దాసరి రామలింగం, దాసరి ఆంజనేయులు, దాసరి నరసిం హులు, కారంపూరి శ్రీనివాస్, సాదుల నరేందర్, విష్ణు, బోజ్జ మహేశ్, బింగి రవీందర్, దాసరి శేఖర్, సంగు రమేశ్, గాజర్ల సిద్దు, యంజాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ

రాయికల్ మండల ఆగుస్టు 7(తెలంగాణ పత్రిక):



భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్‌గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమ ంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మున్సిపల్ కౌన్సిలర్లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి భావనను ప్రతి ఇంటికి చేరవేయాలి

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ "హర్ ఘర్ తిరంగా"కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశా ముఖ్య అతిథి జిల్లా మీడియా ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా దేశ గౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండాలని సూచించారు. ఈనెల 10 తేదీన ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ప్రతి కార్యకర్త నాయకులు కుటుంబ సమేతంగా జాతీయ జెండాను ఇంటిపై ఆవిష్కరించాలని అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర జిల్లా అధ్యక్షుల పిలుపుమేరకు ఈనెల 12 తేదీన మండల స్థాయిలో హర్ ఘర్ తిరంగా యాత్రను నిర్వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శులు రాజు స్వామి నాయకులు పత్తి స్వామి బండ దేవయ్య నాగరాజ్ గౌడ్ సర్వోత్తమ్ శ్రీనివాస్ తిరుపతి లింగం శ్రీనివాస్ చారి శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ప్రసాద్ రమేష్ శంకర్ రాజు శ్రీధర్ గౌడ్ రాజు నవీన్ ఎల్లం స్వామి నాయకులు పాల్గొన్నారు

# బెంగళూరులో జరిగిన జాతీయ మహాసభలో పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ నాయకులు

-కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాలి

-చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి..... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 7:(తెలంగాణ పత్రిక):-




మండల్ కమిషన్ సిఫార్సుల అమలు తేదీని ప్రకటించిన రోజైన ఆగస్టు 7న దేశంలోని ప్రతి రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభలు నిర్వహిం చాలని నిర్ణయించి,గత పది మహాసభలు దేశంలోని ఏపీ నుండి యూపీ వరకు నిర్వహించుకుంటూ వచ్చామని ఈ సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహిస్తున్నామని జాజుల లింగంగౌడ్ తెలిపారు. బెంగళూరు యూనివర్సిటీ లోని జ్ఞానజ్యోతి ఆడిటోరియం లో జరిగిన జాతీయ ఓబీసీ 11వ మహాసభలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతి జనగణనలో ఎస్సీ ఎస్టీ ల జనాభాను లెక్కిస్తున్నారు కానీ బీసీలను లెక్కిస్తానికి మాత్రం కేంద్ర ప్రభుత్వానికి మనసు ఒప్పడం లేదన్నారు. బీసీ కులగణన చేయాలనీ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ ఈ సందర్భంగా లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గ య్య, బుజ్జ కృష్ణ, పానుగంటి విజయ్, బంటు కవిత, మల్లి కార్జున యాదవ్, మధు యాదవ్, నిద్ర సంపత్ నా యుడు, నక్క నాగరాజు, అనంతుల సాయి, నందగో పాల్, తుపాకుల తుఖారాం, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన హ్యాండ్‌బుక్ సమాచారాన్ని నాణ్యతతో సేకరించాలి: రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక




జనగణన--2027 సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (ణజనదీ) సమాచార సేకరణను నాణ్యతతో, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతి హోళికేరి మాట్లాడుతూ విద్య, వైద్యం, తాగునీరు, పారిశు ద్ధ్యం, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామాల ప్రత్యేకతలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. డీసీహెచ్‌బీ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా గ్రామ, పట్టణాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు సమాచార సేకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సమాచార సేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా జనగణన అధికారి ఠ ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఎరువుల దుకాణాల తనిఖీలు

-పారాక్వాట్ గడ్డి మందుల విక్రయిస్తే కఠిన చర్యలు: అధికారులు హెచ్చరిక

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :





పట్టణంలోని ఎరువులు, పురుగుమ ందుల విక్రయ దుకాణాల్లో వ్యవసాయ అధికారి (ఏఓ) రామ్ నర్సయ్య, ఎస్సై మహేందర్ రెడ్డి శు క్రవారం సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, మందుల నిల్వలు, విక్రయ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిషేధిత లేదా నిబంధనలకు విరుద్ధంగా పారా క్వాట్ (Paraquat) గడ్డి మందు లను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రభు త్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు అనుమతించబడిన నాణ్యమైన ఎరువులు, పురుగుమందులనే విక్రయించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో నిబంధనల అమలుపై రాజీ ఉండదని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

బీజేపీ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిగ్రీ, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులకు మద్దతుగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్ కుమార్ మాట్లాడుతూ, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు అందక వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో రాస్తారోకాలు, ధర్నాలు నిర్వహించడంతో పాటు మంత్రుల పర్యటనలను నిరసనలతో అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చింతలఠాణ నరేష్, తంగళ్లపల్లి మాజీ అధ్యక్షుడు కోలా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్, నాయకులు ఎల్గం అభిలాష్, అభిలాష్, సాయిదీప్, వంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలి

ముధోల్:ఆగస్టు07(తెలంగాణ పత్రిక):

ఈనెల 11 తేదీలోపు మండల కేంద్రంలోని టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియ ట్ మొదటి సంవత్సరంలో పలు విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయ ని కళాశాల ప్రిన్సిపల్ పద్మ శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ సీ విభాగంలో ఎస్టీ -- 18, ఎస్సీ -- 2, బైపీసీ విభాగంలో ఎస్టీ -- 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన, ఆసక్తి ఉన్న విద్యార్థులు టీజీటీడబ్ల్యూ ఆర్‌జేసీ బాలికల కళాశాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# అడేల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)



గురువారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండ లంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ. మహా అడెల్లి పోచమ్మ అమ్మవా రిని దర్శించుకొన్న బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం జేఈఈ మెయిన్ లో అల్ ఇండియా 461 ర్యాంక్ సాధించిన సందర్భంగా తలమడుగు మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పబ్బు అశోక్ కుమారుడు పబ్బు వ్రతంను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు తలమడుగు పాక్స్ చైర్మన్ ఎల్మా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అశోక్, కార్తీక్ రెడ్డి, గంగారెడ్డి, మాజీ అడెల్లి చైర్మన్ లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## కోలూర్‌లో అన్నాభావు సాఠే జయంతి వైభవంగా



తానూర్:07ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని కోలూర్ గ్రామంలో అన్నభావు సాఠే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం గ్రామంలోని ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూజ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవ్ రావ్, ఉప సర్పంచ్, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలే రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, రిటైర్ ఫారెస్ట్ అధికారి గైక్వాడ్ గంగాధర్, వార్డ్ సభ్యులు,ప్రజాప్రతినిధులు ,నాయకులు, గ్రామస్తులు,అన్నా భావు సాఠే యువజన సంఘం నాయకులు,అన్నభావుసాఠే కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అన్నదానం చేపట్టారు.

## నూతన ఎంపీడీఓ ప్రభాకర్‌రావుకు సన్మానం



నంగునూరు, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంపీడీఓ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌రావును నంగునూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గాండ్ల రమేష్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని ఎంపీడీఓను కోరారు. నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌రావుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంగ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తాతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 7:



ప్రగతినగర్: 276 ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు (తాతిరెడ్డి) జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయనను ప్రగతినగర్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. తాతిరెడ్డి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్ల దివాకర్ మాట్లాడుతూ బొమ్మ వెంకటేశ్వర్లు తాతిరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రగతినగర్ డివిజన్ ప్రజలకు మరింత సేవలందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్కోల్ శ్రీనివాసరావు, గణపతిరావు, డా. శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూరు ఖిల్లా అభివృద్ధి, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కోసం పీసీసీ అధ్యక్షుడికి వినతి

శంకరపట్నం ఆగస్టు 07:(తెలంగాణ పత్రిక )



పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జన సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ మొలంగూర్ ప్రభుత్వ భూముల గురించి మరియు మొలంగూరు ఖిల్లా పర్యటక కేంద్రం గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మొలంగూర్ ప్రభుత్వ భూములలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కింద స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన మొలంగూర్ ఖిల్లాను భూ అక్రమ దారుల నుండి కాపాడి పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరిచినట్లయితే అతిపెద్ద సందర్శక స్థలంగా అభివృద్ధి చెందుతుందని మొలంగూర్ ఖిల్లా చరిత్రకు సంబంధించి పూర్తి వివరాలను అందించిడం జరిగింది.

# ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేయాలి

**-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి దానికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్మికుల సంఖ్యను మరింత పెంచి.. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రారాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల పనులపురోగతిపై అడిగి తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో మిగతా వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై పర్యాటక శాఖ, వేములవాడ మున్సిపల్ శాఖ అధికారులకు సూచనలు చేశారు.బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిపై ఆరా తీశారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణ తుది దశ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ టవర్ల నిర్మాణ పనులను త్వరితగతిన మొదలు పెట్టాలని సూచించారు. జిల్లా వైద్య కళాశాల, బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సిరిసిల్లలో కోర్టు సముదాయ పనులు షెడ్యూల్ ప్రకారం చేయాలని అధికారులను సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్ పీడీసీఎల్ ఈఈ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వీటీఏడీఏ తదితరులు ఉన్నారు.

# ట్రాక్టర్ చక్రాల కింద రైతు జీవితం ఛిద్రం







**-పొలం దున్నుతుండగా బోల్తాపడిన ట్రాక్టర్**

**-రైతు సంతోష్ మృతి..భార్య, ఇద్దరు పిల్లలకు తీరని విషాదం**

**-రాజగోపాలపేట పంచాయితీ పరిధిలోని శివాజీ నగర్ లో విషాదఛాయలు**

నంగునూరు, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):

పంట పండించి కుటుంబాన్ని పోషించాలనే ఆశతో పొలంలోకి వెళ్లిన ఓ రైతు.. తిరిగి ఇంటికి రాలేదు. వ్యవసాయ పనుల్లో భాగంగా తన స్వంత ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా జరిగిన ప్రమాదం అతని ప్రాణాలను బలిగొంది. క్షణాల్లో జరిగిన ఈ దుర్ఘటన ఓ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివాజీ నగర్‌కు చెందిన సందబోయిన సంతోష్ (32) శు క్రవారం తన పొలంలో వ్యవసాయ పనులు చేప ట్టాడు. ఎప్పటిలాగే తన స్వంత ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ కింద సంతోష్ చిక్కుకు పోవడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

**-జేసీబీతో ట్రాక్టర్ తొలగింపు.. వెలుగులోకి విషాద దృశ్యం**

ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాక్టర్ కింద సంతోష్ చిక్కుకు పోవడంతో అతడిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేశారు. చివరకు జేసీబీ సహాయంతో బోల్తాపడిన ట్రాక్టర్‌ను పైకి లేపి, దాని కింద చిక్కుకున్న మృతదేహాన్ని వెలికి తీశారు. అప్పటి వరకు పొలంలో పని చేస్తూ కనిపించిన సంతోష్.. కాసేపటికే విగతజీవిగా మారడం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. ప్రమాద స్థలంలో కుటుంబ సభ్యుల రోదనలు, బంధువుల ఆర్తనాదాలతో విషాద వాతావరణం నెలకొంది.

**కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన భార్య, ఇద్దరు పిల్లలు**

సంతోష్ మృతితో అతని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. మృతుడికి భార్య సరిత తో పాటు ఇద్దరు పిల్లలు నిత్యశ్రీ, అన్విక ఉన్నారు. కుటుంబ పోషణ కోసం వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న సంతోష్ ఆకస్మిక మరణంతో ఆ కుటుంబ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. ఉదయం పొలం పనులకు వెళ్లిన వ్యక్తి.. ఇక తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్త కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భర్తను కోల్పోయిన భార్య సరితతో పాటు తండ్రిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు నిత్యశ్రీ, అన్విక పిల్లల పరిస్థితి చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. పిల్లలకు తండ్రి లేని లోటు జీవితాంతం వెంటాడనుండగా, భార్యకు కుటుంబ బాధ్యతలు ఒక్కసారిగా భారంగా మారాయి.

**రైతు జీవితంలో మరో విషాదం**

రైతు పంటను పండించేందుకు భూమిని దున్నుతాడు. విత్తనం వేస్తాడు. పంట కోసం ఎండనకా, వాననకా కష్టపడతాడు. అదే వ్యవసాయ పనిలో ఉపయోగించే యంత్రం ఒక్కోసారి ప్రాణాలను హరిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సంతోష్ విషాదం కూడా వ్యవసాయ యంత్రాల వినియోగంలో మరింత అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేస్తోంది. ట్రాక్టర్‌తో పొలం దున్నే సమయంలో నేల స్వభావం, పొలం వాలుదనం, ట్రాక్టర్ వేగం, డ్రైవింగ్ పరిస్థితులు వంటి అంశాలపై రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాన్ని శాశ్వతంగా విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని ఈ ఘటన మరోసారి చాటి చెబుతోంది.

**రైతు కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

సంతోష్ మృతితో నిరుపేద రైతు కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో భార్య సరిత, ఇద్దరు పిల్లలు నిత్యశ్రీ, అన్విక భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పిల్లల విద్య, కుటుంబ భవిష్యత్తుకు అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంట సాగు కోసం పొలంలోకి వెళ్లిన రైతు.. కుటుంబం కోసం ప్రాణాలు అర్పించినట్టుగా మిగిలిపోయాడు. సంతోష్ తిరిగి రాకపోయినా.. అతని భార్య, పిల్లలకు సమాజం అండగా నిలవడం ఇప్పుడు మనందరి మానవీయ బాధ్యత.

**కేసు నమోదు**

సంతోష్ భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రాజగోపాల పేట పోలీసులు పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నంగునూరు, ఆగస్టు 7(తెలంగాణ పత్రిక):



నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన బొజ్జ గోపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన మహేందర్ గౌడ్ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆపద సమయంలో తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ సంఘ సభ్యులు దాసరి శ్రీనివాస్, రచ్చ సిద్దు, నాగుల గోపి, ఆరగొండ శశికుమార్, పోతన వినోద్, బొజ్జ మల్లేశం, బొజ్జ మహేష్, ధీకొండ భాను, కారంపూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి బియ్యం అందించి ఆదుకున్న మహేందర్ గౌడ్‌ను పలువురు అభినందించారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట నుండి లింగన్నపేట వెళ్లే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేసి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నీటిలో నిలబడి (జల దీక్ష) నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం అంటూ ర్యాలీలు పాలాభిషేకాలు చేయించుకొని ఉన్న పాత బ్రిడ్జిని కూలగొట్టి ప్రతి వర్షాకాలానికి ప్రయాణికులకు రైతులకు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. ఇక్కడి ఓట్లతో గెలుపొంది ఏనాడు కూడా బ్రిడ్జి నిర్మాణం పనులపై గాని ప్రజా సమస్యలపై గాని సమీక్ష



నిర్వహించకుండా రాష్ట్రం మీద పడి ఊరేగుతున్నాడని ఎద్దేవా చేశారు. రానున్న రోజులలో కేటీఆర్ కి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పై ఎటువంటి పురోగతి సాధించక లేకపోవడం వర్ష ప్రభావం వల్ల ఎగువ మానేరు కు జలకల రావడంతో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏదో సాధించినట్టుగా ఎగువ మానేరును సందర్శించారు తప్ప, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలించకుండా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న కన్నెత్తి చూడలేక పోతున్నారని గుర్తు చేశారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధించిన అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు పేరుగుతున్నా ఆదరణ

**-దేశ సంపద కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న మోడీ**

**-రైతు సంఘం జాతీయ మహాసభల జయప్రదానికి ఇంటింటి ప్రచారం**

**-నియోజకవర్గ స్థాయి సమావేశంలో జూలకంటి**

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 7:(తెలంగాణ ప్రతినిధి):-

ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ నియంతగా ఉన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతుందని చేసిన వ్యాఖ్యలు కమ్యూనిస్టుల పట్ల ఆయన భయపడుతున్న వైఖరి స్పష్టమవుతుందని తెలిపారు. ప్రపంచంలోని చైనా క్యూబా వెనిజులా తదితర కమ్యూనిస్టు దేశాల్లో వస్తున్న పరిణామాలు కమ్యూనిజం కనుమరుగవుతుంది అన్న వారికి కనువిప్పు కలిగించే విధంగా ఉందని వారు వివరించారు. అంతర్జాతీయంగా కమ్యూనిజం అజేయమన్న సంగతి జరుగుతున్న మార్పుల వల్ల స్పష్టమవుతుందని వారు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు రైతు విద్యార్థి మధ్యతరగతి వర్గాలను ఇబ్బందుల పాలు చేసే విధానాలకు పాల్పడుతుందని వారన్నారు. దేశ సంపదను కొల్లగొట్టి పెట్టుబడిదారులకు దాసోహం అనే విధంగా మోడీ ప్రభుత్వం గత 12సంవత్సరాలుగా







కొనసాగుతుందని దీనికి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఇటీవల నీట్ పరీక్షలో జరిగిన అవకతవకతో క లపై విద్యార్థులు చేసిన పోరాటాలకు కేంద్రం తన ఓటమిని అంగీకరించే విధంగా మంత్రిని రాజీనామా చేయించిందని వారు తెలిపారు. మతం పేరుతో పాలకుల అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు సంఘటితం కావలసిన పరిస్థితి ఏర్పడుతున్నాయని బలమైన ఉద్యమాలు నడపాలని అందుకు త్యాగాలు అవసరమని ఆయన సూచించారు. సర్ పేరుతో కేంద్రం ఓట్లు తగ్గించాలని చూస్తుందని దీన్ని వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు అమలు చేస్తామని అధికారాన్ని దక్కించుకొని అధికారంలోకి రాగానే వాటిలో కొన్నింటిని మాత్రమే అమలు చేయటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా ఆ పార్టీలోని కుమ్ములాటలతో కాలం గడుపుతుందని విమర్శించారు. నవంబర్ మాసంలో జరిగి రైతు సంఘం జాతీయ మహాసభలకు నిధులను సేకరించాలని ప్రతి రైతుని కలవాలని బహిరంగ సభకు ఇంటికో మనిషి ఊరుకో బస్సు లో తరలిరావాలని ఆయన కోరారు. 10వ తేదీన జరిగే జైల్ భరో కార్యక్రమం విజయవంతం చేయాలి. జిల్లా కార్యదర్శి వీరారెడ్డి. ఈనెల 10వ తేదీన దేశవ్యాప్తంగా జరుప తలపెట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నాడు దేశానికి స్వాతంత్రం కావాలని జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇది అత్యంత ప్రాధాన్యమైన పోరాటమని తెలిపారు. నేటి పాలకులు బహుళ జాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని దాన్ని నిరసిస్తూనే దేశాన్ని రక్షించుకోవాలని ఉద్దేశంతో జైల్ భరో కార్యక్రమాము జరగనుందని వారు తెలిపారు. దేశంలో నాలుగు లేబర్ కోర్టు వల్ల రైతులు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చే పరిస్థితులు లేవని వారు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తీసుకొని వచ్చి ఉచిత కరెంటుకు తిలోదకాలు ఇవ్వాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పుకొట్టాలని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి, పట్టణ కార్యదర్శులు మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, గిరిజన సంఘం నాయకులు ఎర్రనాయక్ అడవిదేవులపల్లి మండలం కార్యదర్శి సైదులు, మహిళా సంఘం నాయకులు అరుణ, నాగమణి, గోవర్ధన, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిబిరాలను చేరుకోవచ్చు... ఎమ్మెల్యే బిఎల్ఆర్



**-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణి**

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 7:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హోసింగ్ బోర్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి, వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యేనని ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మా నాయక్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి జన్మదిన వేడుకలు



శంకరపట్నం ఆగస్టు 07:( తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలు శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నంలో శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కాచాపూర్ మాజీ సర్పంచ్ గా సేవలందించిన గట్టు తిరుపతి గౌడ్ కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. శుక్రవారం జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని కేశవపట్నంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారు తిరుపతి, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు గోపగోని బసవయ్య, కీసర సంపత్, గాజుల మహేష్లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ



కామారెడ్డి, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కాలేజి లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తన్న ఉచిత నోటు బుక్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ జి.శంకర్ విద్యార్థుల కు పంపిణీ చేశారు ఉచిత విద్య తో పాటు ఉచిత పుస్తకాలు నాణ్యమైన విద్య అందిస్తూ పేద విద్యార్థులకు అనుకూలంగా సహాయం అందిస్తున్నారు.విద్యార్థులు వినియోగించుకొని చదువుల్లో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిబిపేట్‌లో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



కామారెడ్డి, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రంలో తలసేమియా చిన్నారుల కోసం వాసవి క్లబ్, ఐవిఎఫ్, కామారెడ్డి రక్తదాతల సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 98 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ పి. నాగరాణి, ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల కు ఫిర్యాదు లేఖను అందించిన బీజేవైఎం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)



ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని లక్ష్యంగా చేసుకుని అసభ్యకర, రెచ్చ గొట్టే పోస్టర్లు వేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యక రలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా యువ మోర్చా (బిజెవైఎం) నిర్మల్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు దొడ్డికింది నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం జిల్లా ఎస్పీ గారికి అధికారికంగా ఫిర్యాదు లేఖను అందజేసింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజు నరేష్, సాదం అరవింద్, సాత్విక్, ఈశ్వర్ మరియు జుట్టు దినేష్, విజయ్, అనిల్, హరీష్, వెంకటేష్,భరత్ తదితరులు పాలుగోన్నారు.

## తాడ్వాయిలో కల్తీ కల్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్




కామారెడ్డి ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండలం కరడ్‌పల్లి గ్రామంలో ఆల్ప్రాజోలామ్ మత్తు పదార్థం కలిపిన కల్లు విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. తనిఖీల్లో 60 కల్లు సీసాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు సేవించిన ఇద్దరికి డ్రగ్ పరీక్షల్లో బెంజోడయాజెపైన్ పాజిటివ్‌గా తేలినట్లు సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## మిర్యాలగూడలో డంపింగ్ యార్డ్ ఆధునికరణ పనులను పరిశీలించిన చైర్మన్ కమిషనర్



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 7:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ఆధునీకరణ పనులు చేపట్టారు స్థానిక పట్టణ పారిశుధ్యం వ్యర్థాల శుద్ధిని మెరుగుపరిచే దిశగా చేపట్టిన ఒక ప్రధాన చర్యలో భాగంగా మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి కొత్తగా వచ్చిన యంత్రాలను సమీక్షించటానికి శుక్రవారం స్థానిక డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు ఈ అత్యాధునిక పరికరాలు ఒక నెలలోగా పూర్తిసాధ్యిలో పనిచేయడం ప్రారంభిస్తాయి అన్నారు. ఈ సదుపాయంతో సమగ్రమైన ఆధునికరణ జరుగుతుందని చెప్పారు. ఇకపై మున్సిపాలిటీ మరింత సుస్థిరమైన సమర్థవంతమైన వ్యర్థాల శుద్ధిని నిర్ధారించడానికి మున్సిపల్ అధికారులు డంపింగ్ యార్డ్ యొక్క పునరుద్ధరణ ఆధునికరణ దీర్ఘకాలిక నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించనున్నట్లు ఆమె తెలిపారు.

## జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకున్న చేనేత కార్మికులు



కామారెడ్డి, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చేనేత సహకార వస్త్రోత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్ కామారెడ్డి జిల్లా బీబీపేట లో శుక్రవారం ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం జరుపుకున్నారు అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తుమ్మ మచ్చేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా 1905 సంవత్సరంలో ఆగస్టు 7 న బ్రిటిష్ వారిపై వ్యతిరేకతతో స్వదేశీ వస్తువులను వాడాలి విదేశీ వస్తువులను తరిమికొట్టాలని నిర్ణయించడం జరిగింది. కాబట్టి స్వదేశీ వస్త్రాలను ధరించాలి విదేశీ వస్త్రాలను నిర్మూలించాలి అని ఉద్యమంలో చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది అప్పటినుండి ఖాదీ జాతీయ వస్త్రం అయింది కాబట్టి స్వాతంత్ర ఉద్యమంలో చేనేత కార్మికుల యొక్క పాత్ర చాలా గొప్పది అని మన జాతిపిత మహాత్మా గాంధీ చరకను తిప్పడం జరిగింది అట్లాగే ఈ ఉద్యమాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ మరింత ముందుకు తీసుకు పోవడం జరిగింది కాబట్టి మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చెన్నై సభలో 2015 ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారు. అప్పటినుండి ఆగస్టు 7న పండగల జరుపుకుంటున్నాం అని అన్నారు ఇది 12వ జాతీయ చేనేత దినోత్సవం కాబట్టి సంఘం ఆవరణలో 12 చెట్లను నాటారు. చేనేత ప్రతిజ్ఞను చేశారు మరియు నేత కార్మికుడైన భూమలింగం ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా చందుపట్ల ప్రశాంత్ అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు తుమ్మ రవీందర్ సెక్రటరీ తుమ్మ మచ్చేందర్ కోశాధికారి శివరాత్రి రామచంద్రం డైరెక్టర్లు ఒల్లెల దేవేందర్ గడీల మారుతి శర్బనీ సంతోష్ కన్నా లక్ష్మి మెరుగు శారద మరియు భూమలింగం భాస్కర్ కారంపూరి వేణు, రాజేశం, లక్ష్మణ్, చింతకింది వేణు, రమేష్ తదితరులు అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరు పండగ వేడుకలు

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల.

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 7.

కోటగిరి మండల కేంద్రంలోని ఊరు పండగను గ్రామ పెద్దలు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ధూప దీప నైవేద్యాన్ని సమర్పించి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ఉన్న ఊరు దేవతలకు గ్రామస్తులందరూ కలిసి ప్రత్యేక పూజలు చేసి దూపదీప నైవేద్యాన్ని సమర్పించి మా గ్రామం గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... ఆషాడమాసంలో గ్రామ దేవతలకు ప్రత్యేకంగా గ్రామ మహిళలు బోనాలను సమర్పిస్తూ దూపాధిప నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఆషాడ మాసంలో హైదరాబాదులోని లస్కర బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా బోనాల పండుగను తెలంగాణలో అన్ని జిల్లాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగలను గ్రామంలో ఊరు పండుగలను నిర్వహిస్తారని



తెలిపారు. ఆషాడ మాసంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేయడంతో వర్షాలు అధికంగా పడి చెరువులు కుంటలు నిండుతాయన్నారు. బోరుల వద్ద నీటి శాతం పెరిగి పంటలు పండుటకు రైతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. కోటగిరి గ్రామంలో నిరుపేదలు ఇంటి స్థలాలు లేనివారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండుటకు అవకాశాన్ని కల్పిస్తూ ఇల్లు నిర్మించుటకు వారికి అనుమతులు ఇవ్వాలని అధికారులకు సూచించారు లబ్ధిదారులకు ఇండ్లను ఇస్తున్నట్టు అనుమతులు ఇచ్చి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసుకోవాలని ఆయన ఆదేశించారు వారి అసంపూర్తిగా ఇండ్లలో పని పూర్తి చేసుకున్న వారికి పూర్తిగా బిల్లులు ఇస్తామని తెలిపారు.



కోటగిరిలో 50 పడకల ఆసుపత్రి పూర్తి చేసి మెరుగైన వైద్య సేవలు అందించుటకు సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. బాన్సువాడలో నర్సింగ్ కాలేజీ వర్నిలో ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. వర్నిలోని ఆసుపత్రి నందు డాక్టర్లతో పాటు సిబ్బందిని భర్తీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఏంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్ తెల్ల రవికుమార్ వేముల నవీన్ పంది ముక్కుల సాయిలు కూచి సిద్దు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే ధ్యేయం

-ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

నంగునూరు, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత రంగం పోషించిన పాత్ర చిరస్మరణీయమని, స్వదేశీ ఉద్యమానికి చేనేత బలమైన ఆయుధంగా నిలిచిందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. నేతన్నల సంక్షేమం, చేనేత రంగం అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పద్మశాలి సమాజం, మండల చేనేత సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, చేనేత కార్మికులు, పద్మశాలి సంఘం సభ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమంలో చేనేతకు అత్యంత ప్రాధాన్యత కల్పించారని గుర్తుచేశారు. రాట్నంపై స్వయంగా నూలు వడుకుతూ ఖాదీ వినియోగాన్ని ప్రజల్లోకి



తీసుకెళ్లారని తెలిపారు. చేనేత కేవలం ఒక వృత్తి కాదని, అది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళా నైపుణ్యాలకు ప్రతీక అని పేర్కొన్నారు. నేతన్నలకు ప్రభుత్వ అండ వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పవన్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి భద్రత, ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చేనేత వస్త్రాలు వినియోగించాలి మండల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దాసరి రవికుమార్ మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "నేతన్న జీవిస్తేనే చేనేత పరిశ్రమ మనుగడ సాగిస్తుంది" అని పేర్కొంటూ, ప్రజలు చేనేత వస్త్రాలను అధికంగా వినియోగించి నేతన్నలకు చేయూతనివ్వాలని కోరారు. నంగునూరు పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని రాజకీయాలకు అతీతంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేతన్నలకు భరోసా కల్పిస్తూ చేనేతకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా కృషి చేయాలని కోరారు. "నేతన్నను కాపాడుకుందాం... చేనేతను బతికించుకుందాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచ్చ సిద్ధు, దాసరి రాజు, దాసరి రామలింగం, దాసరి అంజనేయులు, పోతన వినోద్, ఆరగొండ శశికుమార్, దీకొండ భాను, కారంపూరి శ్రీనివాస్, సాదుల రాజు, సాదుల నరేందర్, బింగి రవిందర్, బొజ్జ మహేశ్, వేముల రాజమౌళి, గాజర్ల సిద్ధు, ఆనందాసు విష్ణుమూర్తి, సంగు రమేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు ఆడియో సిస్టర్ బెంచీలు బహుకరణ

-రోటరీ క్లబ్ ద్వారా 50 బెంచీలు అంధిచిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు7:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం రోజున రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ 1,50,000/ విలువగల ఆడియో సిస్టమ్, బెంచీలను అందజేశారు. రోటరీ క్లబ్ వారు గతేడాది కూడా పాఠశాలకు 50 బెంచీలను అందించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్,1టౌన్ ప్రెసిడెంట్ కోడిరెక్క ఇంద్ర కుమార్, 2టౌన్ ప్రెసిడెంట్ మొయిజ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ హాజరయ్యారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా పాఠశాలకు వస్తు సామగ్రిని అందజేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ



దాతలు అందించిన సహకారంతో విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలు సామాజిక అవగాహన పెంచడానికి నైతిక విద్యతో పాటు దేశ భక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాయని కొనియాడారు. రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, ముమ్ముందు కూడా పాఠశాల అభివృద్ధి కోసం రోటరీ క్లబ్ వారు సహకరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాజీ



రోటరీ క్లబ్ గవర్నర్ అశోక్ కుమార్, అలాగే సభ్యులు రాములు, వీరయ్య, జ్ఞానదయాల్, మార్కండేయ, సుదర్శన్, సూరిశెట్టి రఘురాం, సురేందర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. ?అలాగే పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ నల్లపాటి వెంకటేశ్వర్లు, సెక్రటరీ కాకర్ల నరేందర్, పాఠశాల కమిటీ సభ్యులు డి.ఎస్.పి. ప్రసాదరావు, సబ్బని రాజేంద్రప్రసాద్, గంగవరపు శ్రీనివాస్, పెరుమాళ్ళ రాంబాబు, జలగం లక్ష్మణ్, పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రబీంద్ర పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

ముథోల్:07ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, పోతరాజు, శివసత్తుల వేషధార ణలతో ఆకట్టుకున్నారు. బోనాలతో నెత్తిన ఎత్తుకొని పోతరాజు, శివస త్తులు తెలంగాణ బోనాల పండుగ పాటల పైన నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్



అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బోనాలు తెలంగాణ ప్రజల భక్తి, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. దీంతో బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

**పాల్వంచ, ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక):**
పాల్వంచ కేటీపీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నవ లిమిటెడ్ పాల్వంచ, రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, దంత ఆరోగ్యంపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నోటి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుడు సంగమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా




ఉంటాయని తెలిపారు. నవ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం హెడ్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ సంస్థ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు బల్లలు, డిజిటల్ పరికరాలు, మొబైల్ సైన్స్ కార్యక్రమాలు, ట్యూషన్లు, కంప్యూటర్ ఉపాధ్యాయుల నియామకం, ఫర్నిచర్, అదనపు తరగతి గదుల



నిర్మాణం వంటి సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీపీఆర్ఎల్ కుమారి, ఉపాధ్యాయుడు సంగమేశ్వరరావు, ఉపాధ్యాయులు, నవ లిమిటెడ్ సీఎస్ఆర్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్, సీఎస్ఆర్ సిబ్బంది, రోహిణి ఫౌండేషన్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు యువజన నాయకుల సన్మానం**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 7:**
విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు పిలుపు మేరకు ఇటీవల నిర్వహించిన యువ సంగ్రామ సభను విజయవంతం చేయడంతో పాటు, ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగిన నీట్ పేపర్ లీకేజీ నిరసనకు సంఘీభావంగా హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర



పోషించినందుకు శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును యువజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికీ రాజీపడదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అనంతరం మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, సురేష్‌రెడ్డిలతో కలిసి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయడంపై నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సీఎంసీ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, విజయ్‌రామ్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంటరి మహిళ భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి

**-చల్మెడ లక్ష్మీనరసింహారావుపై విచారణ జరిపి కేసు నమోదు చేయాలి**
**-తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):**
బొమ్మకల్ పరిధిలో ఒంటరి మహిళకు చెందిన భూమిని కబ్జా చేశారనే ఆరోపణలపై చల్మెడ లక్ష్మీనరసింహారావుపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. బాధిత మహిళ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త సింగరేణి కార్మికుడిగా పనిచేసి మృతి చెందడంతో వచ్చిన డబ్బులతో పిల్లల భవిష్యత్తు కోసం బాధిత మహిళ భూమిని కొనుగోలు చేసిందని హరిప్రసాద్ తెలిపారు. ఒంటరి మహిళ కావడంతో ఆమెకు అండగా ఎవరూ ఉండరనే భావనతో భూమిని ఆక్రమించేందుకు



ప్రయత్నించడం దారుణమన్నారు. భూమి వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వస్తున్న ఆరోపణలపై రెవెన్యూ అధికారులు, పోలీసులు వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. బాధిత మహిళను కార్యాలయానికి పిలిపించి బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై కూడా విచారణ జరిపి, నిజాలు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్నా చట్టానికి ఎవరూ అతీతులు కారు కరీంనగర్ జిల్లాలో భూ కబ్జాదారులు, భూ మాఫియాపై పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హరిప్రసాద్ అన్నారు. రాజకీయ నాయకుడిననే పేరుతో మహిళను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలను సహించరాదన్నారు. ఆరోపణలు నిజమని తేలితే చల్మెడ లక్ష్మీనరసింహారావుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.భూ కబ్జా ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయితే చల్మెడ లక్ష్మీనరసింహారావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది.బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎంతవరకైనా పోరాటం చేస్తామని గుంజపడుగు హరిప్రసాద్ స్పష్టం చేశారు.

# స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన స్వతంత్రీయ సమపార్జనకు ఒక సాధనంగా నిలిచిందే చేనేత

**ఓదెల ఆగస్టు 07 తెలంగాణ పత్రిక**
ఓదెల మండల కేంద్రంలో ఓదెల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని చేనేత కార్మికులను ఘనంగా శాలలతో సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక స్వతంత్ర సమపార్జనకు ఒక సాధనగా నిలిచిన చేనేత అని అన్నారు భారత స్వతంత్ర ఉద్యమంలో చేనేత



అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాపోలు ఆనంద భాస్కర్ 2005లో చేనేత దినోత్సవానికి సంబంధించిన అన్నిటిని పరిశోధన చేసి చారిత్రిక ఆనవాళ్లను శోధించాడని అన్నారు చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశాడు భారత స్వతంత్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చిందని మొదటిసారిగా 1905లో. ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటు దేశీయఉత్పత్తులు పునరుద్ధరణకు పిలుపునిచ్చారని అలా విదేశీ వస్తువులు బహిష్కరణలో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం గా చేయాలని ఆనంద భాస్కరో ప్రతిపాదించడం వల్లనే ఈ దినోత్సవానికి సంబంధించిన దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించాలని అన్నారు అందుకే ఈ చేనేత దినోత్సవానికి ఇంత ఆదరణ ఉందని ప్రతి ఒక్కరు చేనేత కార్మికులను అభినందించుకోవడం అభినందనీయమని కొనియాడారు కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో చేనేత కార్మికులైన క్యాతం సత్యనారాయణ ఊరకొండ రామస్వామి వంగరి రమేష్ క్యాతం శంకరయ్య తదితరులను ఘనంగా సన్మానించడం జరిగినది ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం గౌరవ అధ్యక్షులు భీష్మచారి మరియు మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు ఖ్యాతం శ్రీనివాస్ రాజేందర్ ప్రసాద్ సదానందం రవీందర్ తుమ్మ మధు తాటికొండ సత్యం మాటి సతీష్ దిడ్డి సిద్దు అరకల నారాయణ క్యాతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# దోమకొండలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**కామారెడ్డి ,ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో జాతీయ చేనేత దినోత్సవాన్ని రంగ రంగ వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత సంఘం అధ్యక్షులు బత్తిని సిద్ధిరాములు జెండాను ఎగురవేశారు. అనంతరం పరువు నేతలు మాట్లాడుతూ గ్రామంలోచేనేత ఉత్పత్తుల పెంచుటకు ఉపాధి అవకాశాలు కోసం ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తున్నామని నిరుద్యోగులు యువతీ యువకులు ముందుకు వచ్చి శిక్షణ తీసుకొని ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు. ఉత్సవాలలో స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ బోనాల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి తియ్యల తిరుమల గౌడ్ సంఘం మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు దోమకొండ ట్రస్ట్ ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను బ్యాన్ చేయాలి దానం నాగేందర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**
పార్టీ మార్పు ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టిన దానం నాగేందర్ తాను బిఆర్ఎస్ లో చేరుతున్నట్టు వస్తున్న వార్తలు అవాస్తవం అని చెప్పారు. తన మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అవాస్తవ ప్రచారాలకు సోషల్ మీడియా వేదికగా మారుతోందని, సోషల్ మీడియా పై కట్టడి అవసరమని, అవసరమైతే నిషేధించాల్సిన అవసరం కూడా ఉందని పేర్కొన్నారు. వైఎస్సార్, కేసిఆర్ కంటే బాగా పరిచయాలన్న పట్టుదలతో రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, ప్రతి కార్యకర్తకు ఒక ఇంపార్టెన్స్ ఇస్తూ పార్టీని, ప్రభుత్వాన్ని ఆయన భుజస్కంధాల మీద వేసుకొని పని చేస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న పని తీరే దీనికి నిదర్శనమని, అలాగ చెప్పిన దాన్ని కూడా కటింగ్లు పెట్టి ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఇంటి నిర్మాణానికి డబ్బులు డిమాండ్

**-బాధితుడు సింగారపు బాలాగౌడ్ ఆరోపణ..**
**-"చనిపోతానంటూ" ఆవేదన..**
**-ఫిర్యాదుపై స్పందించిన ఎంపీఓ శ్రీనివాస్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 7**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం పదవ వార్డు లోని ఓఇంటి నిర్మాణానికి అన్ని ప్రభుత్వ అనుమతులు తీసుకున్నప్పటికీ స్థానిక మాజీప్రజాప్రతినిధులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సింగారపు బాలా గౌడ్, బాధితుడు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు. 2023లో ఇంటి నిర్మాణం ప్రారంభించే సమయంలో కొంత పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించినప్పటికీ, అనివార్య కారణాలతో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని తెలిపాడు. ప్రస్తుతం తిరిగి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేస్తుండగా, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు మళ్లీ డబ్బులు ఇస్తేనే పని సాగుతుందని, లేకుంటే పనులు జరగవని చెబుతున్నారని ఆరోపించాడు. ఈ విషయమై కాలనీ వాసులు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వచ్చి నిర్మాణ పనులను నిలిపివేయాలని సూచించినట్లు తెలిపాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితుడు మీడియా ముందుకు వచ్చి తన ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని కోరుతూ, తనకు న్యాయం జరగకపోతే తీవ్ర నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని వాపోయాడు.



**ఎంపీఓ శ్రీనివాస్ స్పందన**
ఈ ఘటనపై స్పందించిన ఎంపీఓ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకొస్తే, నిర్మాణ పనులు ఆగకుండా చట్టబద్ధంగా కొనసాగించేలా అవసరమైన సూచనలు చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా... ఆపదలో అండగా బీర్ల అనిత

-బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం

-సందర్భంగా ప్రత్యేక కథనం



యాదగిరిగుట్ట ఆగస్ట్ 7 తెలంగాణ పత్రిక :

ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కథనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణిగా, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బీర్ల అనిత ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. బీర్ల అయిలయ్య చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా...ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ పేద కుటుంబం ఆపదలో ఉందని తెలిసినా స్పందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి కుటుంబానికి తక్షణ అవసరంగా ఉండేలా క్వింటాల్ బియ్యం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడబిడ్డల వివాహాలను నిర్వహించలేని నిరుపేద కుటుంబాలకు బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక కానుకలు అందిస్తూ, వారి కుటుంబాల్లో సంతోషం నింపుతు ఐన్నారు.ఒక కుటుంబానికి వివాహం అనేది జీవితంలో ముఖ్యమైన ఘట్టమని గుర్తించి, ఆ సమయంలో అండగా నిలవడం ద్వారా తన సేవాభావాన్ని చాటుతున్నారు.

**-ఉచిత అంబులెన్స్ సేవలు...**

ఆపదలో ప్రాణరక్షకంగా అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ అవసరమైన వారికి సహాయం అందిస్తూ, అనేక కుటుంబాలకు ప్రాణరక్షణలో కీలకంగా నిలుస్తున్నారు.

**-ఉన్నత విద్యకు చేయూత**

పేదరికం కారణంగా ఉన్నత చదువులు కొనసాగించలేని విద్యార్థులకు సైతం బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందిస్తున్నారు.

**-ప్రజల కష్టమే... తన బాధ్యతగా**

బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల అనిత, ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ ముందుకు సాగుతున్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో విషాదం, విద్య, వివాహం వంటి సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండాలి... అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించాలి అనే భావనతో బీర్ల ఫౌండేషన్ సేవలను ముందుకు తీసుకెళ్తున్నారు. సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా...బీర్ల అనిత చేపడుతున్న సేవా కార్యక్రమాలు కేవలం సహాయం అందించడానికే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని, నిరుపేదలకు భరోసాను, విద్యార్థులకు భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించేలా కొనసాగు తున్నాయి. బీర్ల అయిలయ్య ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ "ప్రజల కోసం. ప్రజల మధ్యనే" అనే సేవా స్ఫూర్తితో ముం దుకు సాగుతున్న బీర్ల అనితకు ఆలేరు నియోజకవర్గ ప్రజల నుంచి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలు కలగాలని, మరింత కాలం ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిద్దాం.

# పర్యావరణ పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పక్షుల రియల్‌టైమ్ పర్యవేక్షణపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు శిక్షణ గర్గుల్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రోత్సాహంతో, జిల్లా సైన్స్ అధికారి ఎం. సిద్ధిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఎకో సెన్స్ ప్రాజెక్ట్' నమూనాపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధానాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో సంచరించే వివిధ రకాల పక్షులను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడం, పక్షుల ధ్వనుల ఆధారంగా వాటిని గుర్తించడం, అవి కనిపించిన సమయాన్ని నమోదు చేయడం, నిర్దిష్ట ప్రాంతంలో పక్షుల సంచారాన్ని గుర్తించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు. రాస్ప్‌బెర్రీ పై సాంకేతికతను ఉపయోగించి పక్షుల ధ్వనులను గుర్తించడం, వాటి వివరాలను సేకరించడం, సమాచారాన్ని నమోదు చేసి విశ్లేషించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మరింత సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలల్లో ఇలాంటి 'ఎకో సెన్స్' నమూనాలను ఏర్పాటు చేసి, విద్యార్థులను పర్యావరణహిత సాంకేతిక ప్రాజెక్టుల వైపు ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, మండల విద్యాధికారి ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎం. సిద్ధిరామ్ రెడ్డి, స్థానిక అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌చార్జి బాలగంగాధర్, సోహం రోబోటిక్స్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్ బుక్ ఒక గ్రంథం లాంటిది

-డి సి ఓ శ్రీమతి భారతి హోళీ కేరి

కామారెడ్డి, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) డైరెక్టర్ శ్రీమతి భారతి హోలికేరి శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ హ్యాండ్‌బుక్ ప్రభుత్వ శాఖలు, ప్రణాళికా రూపకర్తలు, పరిశోధకులు మరియు ఇతర వినియోగదారులకు జిల్లా స్థాయి సమగ్ర సమాచారాన్ని అందించే విలువైన సమాచార గ్రంథమని తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, విధానాల అమలు, పరిశోధనలు మరియు పరిపాలనా అవసరాలకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఒక ముఖ్యమైన ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 2026 ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఫీల్డ్ వర్క్ను అత్యంత పకడ్బందీగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని క్షుణ్ణంగా ధృవీకరించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ శాఖలు, ప్రణాళికా సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులు ఇతర వినియోగదారులకు విశ్వసనీయ సమాచార వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల క్షేత్రస్థాయిలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి, సమాచార నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్, డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవితేజతో పాటు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15 న ముఖ్యమంత్రి చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి

-వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

-రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి ,ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయం, తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీసీ లో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 15 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారని అన్నారు. అందుబాటులో ప్రాజెక్టుల్లో ఉన్న నీటికి అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా తగిన ప్రణాళికలు పాటించాలని అన్నారు. తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా ప్రోత్సహించాలన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంటల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సిఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలిపేందుకు గ్రామీణ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అవ్వాలన్నారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించి జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని చెప్పారు. పంటల సాగు, వర్షపాతం, తదితర అంశాలు సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. వీసీ అనంతరం ఆయన మాట్లాడుతూ, వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ వీసీలో డి ఎఫ్ ఓ నీరజ్, అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యస్ వై గిరి. డిఆర్ఓ పాండు, సీఈఓ చందర్. డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఈఓ మల్లికార్జున్, వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జీజీహెచ్‌లో నూతన చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌కు ఘన సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్‌గా సేవలందిస్తున్న మహమ్మద్ మతిన్ చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (TGPOA) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు కే. సతీష్, ప్రధాన కార్యదర్శి టి. రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరవింద్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ హిమబిందు సమక్షంలో మహమ్మద్ మతిన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.దఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. మహమ్మద్ మతిన్ ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ పదోన్నతి లభించిందని అభినందించారు.వైద్య సేవల్లో ఫార్మసీ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ఔషధాల నాణ్యత, నిల్వ, సరఫరా, రోగులకు సమర్థవంతమైన ఔషధ సేవలు అందించడంలో వారి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. నూతన బాధ్యతల్లో కూడా మహమ్మద్ మతిన్ అదే నిబద్ధతతో సేవలందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు రమ్య, శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఉమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, సురేష్, నరేష్, నరేందర్ తదితర ఫార్మసీ అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఫార్మసీ అధికారుల పదోన్నతుల కోసం కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబులకు జిల్లా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఆగస్టు 15న సీఎం చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రులు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాలను రైతులు అనుసరిస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు నీటి లభ్యతపై అవగాహన కల్పించేందుకు ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కేవీఎస్‌బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖితతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గర్శకుర్తిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నేతన్న విగ్రహాన్ని పూలతో అలంకరించి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు మాట్లాడుతూ, సమాజానికి వస్త్రాలను అందించే నేత కార్మికులు, పద్మశాలీల సేవలు అమూల్యమైనవని అన్నారు. ప్రతి వ్యక్తి ధరించే వస్త్రం వెనుక నేతన్న కష్టపడి చేసిన శ్రమ దాగి ఉంటుందని, ఆ శ్రమకు తగిన గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించడం ద్వారా నేతన్నల సేవలను గుర్తు చేసుకుంటూ వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భావన ఋషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, అల్వాల గణేష్, వేముల శ్రీనివాస్, గర్శకుర్తి గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రాజేశం, ఉపాధ్యక్షులు గుండా రాజేశం, దుస సురేందర్, నల్ల శ్రీనివాస్, కోశాధికారి చిందం చంద్రశేఖర్, చిప్ప చక్రపాణి, అలువాల తిరుపతి, అన్నల్ దాస్ వెంకటాద్రి, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విటోబా, ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ శ్రీనివాస్, చిందం సత్యనారాయణ, కోశాధికారి బొల్లబత్తి నగేష్, గ్రామ కార్మిక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణతో పాటు పద్మశాలి సంఘం, కార్మిక సంఘం నాయకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత

కామారెడ్డి, ఆగస్టు 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర సేవాదళ్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాకు చెందిన పలువురు మండల, నియోజకవర్గ, టౌన్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర సేవాదళ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది మహేష్ కలిసి నూతన పదాధికారులకు నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడు గడ్డమీది మహేష్ ఆధ్వర్యంలో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా మెహర్ బాబా గౌడ్, కామారెడ్డి టౌన్ అధ్యక్షుడిగా కొమ్మరాజుల సుదర్శన్, కామారెడ్డి మండల అధ్యక్షుడిగా ప్రణీత్ కుమార్ నియమితులయ్యారు. రాజంపేట మండల అధ్యక్షుడిగా వేణుగోపాల చారి, పాల్వంచ మండల అధ్యక్షుడిగా హరీష్, మాచారెడ్డి మండల అధ్యక్షుడిగా మలోత్ మహేష్, దోమకొండ మండల అధ్యక్షుడిగా దోర్నాల ప్రవీణ్ కుమార్, బీబీపేట్ మండల అధ్యక్షుడిగా కలకుంట్ల రాజు, భిక్కనూర్ మండల అధ్యక్షుడిగా గిజువెల్లి మాధవ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ సేవాదళ్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామస్థాయి నుంచి సంస్థను బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రతి నాయకుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# మహాలక్ష్మి ఆలయంలో భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

స్థానిక శక్తి టెంపుల్‌లో శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 450 లడ్డూలను భక్తిశ్రద్ధలతో ఆలయానికి విచ్చేసిన భక్తులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, గూడ రాజు, కొనకటి తిరుపతి, అనుముల సాయికుమార్, సాన్విక, నాగరాజు, దీప్తి తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతపై అవగాహనకు 'సహచరి' కార్యక్రమం

**-జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 70--80 మంది సహచరి సభ్యులతో అవగాహన కార్యక్రమం**



ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, మానవ అక్రమ రవాణా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 'సహచరి' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోజ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 70--80 మంది సహచరి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, ప్రజలకు అందించే పోలీస్ సేవలు, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలు, మానవ అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలు--ఆన్‌లైన్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో ఓటీపీ , పిన్ , పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. అలాగే మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే వేధింపులు, హింస, అక్రమ రవాణా వంటి ఘటనలను నిరోధించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. 'నేను సైతం 2.0' కార్యక్రమంపై కూడా అవగాహన కల్పిస్తూ నేరాల నివారణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమాజంలో భద్రతా వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటి అదనపు డీసీపీ శ్రీ ఎన్. నరసింహారెడ్డి, జవహర్‌నగర్ డివిజన్ ఏసీపీ శ్రీ చక్రపాణి, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, డబ్ల్యూఎస్ఐ కుమారి ఎం. మౌనిక, పోలీస్ సిబ్బంది, షీ టీమ్ ఎస్ఐ మల్లేష్, జవహర్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్--ప్రజల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేసి, మహిళలు, చిన్నారులు, ప్రజల భద్రత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే 'సహచరి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

# నేరేడ్‌మెట్‌లో "సహచరి" అవగాహన కార్యక్రమం

**-మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు**

ఆగస్టు 07, తెలంగాణ పత్రిక




నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయకనగర్ అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం "సహచరి" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈఓడబ్ల్యూ (ఈఓ డబ్ల్యూ ) ఏసీపీ సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై, మహిళలు, ప్రజల భద్రతతో పాటు సమాజంలో పోలీసులతో ప్రజల సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "మీ సురక్ష" కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. మహిళలు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ పోలీసు సహాయం పొందేందుకు జు=జూ డయల్ 112 సేవను ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ప్రమాదం, మహిళలపై వేధింపులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా 112కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, ప్రజలకు అందించే సేవలతో పాటు సమాజంలో "సహచరి" సభ్యుల పాత్ర గురించి కూడా వివరించారు. మహిళలు, యువత, స్థానిక ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంలో సహచరి సభ్యులు కీలకంగా పనిచేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మొత్తం 68 మంది సహచరి సభ్యులు పాల్గొన్నారు. ఈఓడబ్ల్యూ ఏసీపీ సత్తయ్యతో పాటు నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్‌హెచ్ఓ, వెంకటయ్య నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్

## పండగ సాయన్న జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించాలి

-ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బుర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

ముధిరాజ్ నాయకులు పండగ సాయన్న, కొరివి కృష్ణల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బుర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కోరారు. ఇప్పటివరకు ముదిరాజ్ నాయకుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను వివిధ సంఘాలు వివిధ తేదీలలో నిర్వహించి గందరగోళానికి గురయ్యారని, ఇక నుండి ప్రభుత్వమే అక్టోబర్ 22న ముదిరాజ్ నాయకుడు పండగ సాయన్న జయంత్యోత్సవాన్ని నిర్వహించాలని మంత్రి వాకిటి శ్రీహరి అద్వర్యంలో ముక్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరతామని స్పస్టం చేశారు. శుక్రవారం సోమాజీగూడ ప్రెస్క్లబ్ లో వివిధ ముధిరాజ్ సంఘాల నాయకులు , ముదిరాజ్ రచయితలు డాక్టర్ ఎం.ఇందిరా దేవి, జనార్ధన్ ముదిరాజ్, రిటైర్డ్ ముదిరాజ్ ఐఏఎస్ అధికారి జనార్ధన్ లతో కలిసి పండగ సాయన్న జయంతి పై స్పష్టతనిచ్చారు. జనాభాలో అధిక శాతం ఉన్న ముధిరాజ్లు ఐఖ్యంగా పోరాడాలని సూచించారు.ముదిరాజ్ రచయితలు డాక్టర్ ఎం.ఇందిరా దేవి, జనార్ధన్ మాట్లాడుతూ పండగ సాయన్న కేవలం ముదిరాజ్లకే నాయకుడు కాదని సమాజంలో పేదరికంతో అల్లాడుతున్న పీడితులకు క్లిష్టమైన కరువు సమయంలో ఆహారం పంపిణీ చేశారని, నేటికీ పాలమూరు ప్రాంతంలో పండగ సాయన్న పేర పర్వదిన వేడుకలు జరుపుకుంటారని గుర్తు చేశారు. పండగ సాయన్న అప్పటి జిల్లేడు సంస్థానంలోని మెరుగోని పల్లేలో 1852 అక్టోబర్ 22న జన్మించి 1890 డిసెంబర్ 10న నాటి ప్రభుత్వం చేత హత్య (మరణ శిక్ష) గావించబడ్డాడని తాను చరిత్రను తెరిగేసి తన డాక్టరేట్ పరిశోధనలో తెలుసుకున్నానని తెలిపారు. నాటి జిల్లేడు సంస్థానాధీశురాలు రాణి శంకరమ్మ నవాబుల వద్ద బందీగా ఉన్న సాయన్న విడిపించడం కోసం ఫర్మాణా తీసుకువస్తే పాలకులు మారో మత్ ఛోడో అనే చట్టం ద్వారా ఆయనను శిక్షించారని గుర్తు చేశారు, ఇకనుండి ప్రభుత్వమే సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించేలా తమ సంఘం అద్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో పండగ సాయన్న జయంత్యూత్సవ కమిటి అద్యక్షులు కృష్ణ, కొరివి సాయన్న సంఘం అద్యక్షులు నాగేశ్వర్, సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ చోరీ చేస్తుండగా పట్టుబడ్డ ఇద్దరు.. పోలీసులకు అప్పగింత

-లారీ బ్యాటరీ చోరీ చేస్తుండగా గుర్తించిన గ్రామస్తులు.. ఇద్దరిని పట్టుకుని కీసర పోలీసులకు అప్పగింత



ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక)

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బ్యాటరీ చోరీలకు పాల్పడుతున్నారనే అనుమానంతో ఇద్దరు వ్యక్తులను బోగారం గ్రామానికి చెందిన స్థానికులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం.. కీసర, బోగారం పరిసర ప్రాంతాల్లో నిలిపి ఉంచిన లారీలు, ఇతర వాహనాల నుంచి బ్యాటరీలు చోరీ అవుతున్నట్లు గత కొంతకాలంగా వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు గమనించి, వారిని పట్టుకుని విచారించగా బ్యాటరీ చోరీలకు సంబంధం ఉన్నట్లు అనుమానం వ్యక్తమైంది. దీంతో ఆగ్రహానికి గురైన కొందరు గ్రామస్తులు, లారీ ఓనర్లు వారిపై చేయి చేసుకున్నట్లు సమాచారం. అనంతరం ఘటనపై కీసర పోలీసులకు సమాచారం అందించి, ఇద్దరినీ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. గతంలో జరిగిన బ్యాటరీ చోరీలతో వీరికి ఏమైనా సంబంధం ఉందా? మరెవరైనా ఈ చోరీల వెనుక ఉన్నారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల నుంచి చోరీకి గురైన బ్యాటరీలు లేదా ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారా అనే విషయంపై పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా అనుమానాస్పద వ్యక్తులు లేదా చోరీ ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# వెల్ది హరిప్రసాద్ నైపుణ్యం స్పూర్తిదాయకం







-సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఖ్యాతిని మరింత చాటాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుడికి జిల్లా కలెక్టర్ సన్మానన్ని

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ కు చెందిన వెల్ది హరిప్రసాద్ చేనేత నైపుణ్యం స్పూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ కు చెందిన వెల్ది హరిప్రసాద్ సూక్ష్మ మగ్గం, జీ 20 సదస్సు సందర్భంగా దాని ఉద్దేశాన్ని వివరిస్తూ.. అలాగే వివిధ దేశాల ప్రధానమంత్రుల చిత్రాలతో వస్త్రం తయారీ, పీతాంబరం, అగ్గిపెట్టెలో పట్టే, ఉంగరం, దబ్బనంలో పట్టే చేనేత వస్త్రాలు తయారు చేసి విశేష ప్రతిభ చూపుతున్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఇంటికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం వెళ్లారు. హరిప్రసాద్ దంపతులకు పుష్ప గుచ్ఛం అందజేసి.. శాలువాతో సన్మానించారు. హరిప్రసాద్ మగ్గంపై పీతాంబరం, అగ్గిపెట్టెలో పట్టే చీరలను తయారు చేసి సిద్ధంగా పెట్టగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. వాటి తయారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో చీర తయారీకి ఎంత సమయం పడుతుంది? ముడి సరుకు, పెట్టు బడి తదితర అంశాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వెల్ది హరిప్రసాద్ చేనేత రంగంలో నైపుణ్యం చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తన మగ్గంపై ఎంతో నైపుణ్యంతో చీరలు తయారు చేస్తున్నారని కొనియాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఖ్యాతిని ఇప్పటికే జాతీయస్థాయిలో చాటారని గుర్తు చేశారు. మరిన్ని నూతన ఆవిష్కరణలు చేసి.. సిరిసిల్ల ఖ్యాతిని మరింత చాటాలని ఆకాంక్షించారు. చీరలకు మంచి ప్యాకింగ్ రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సంతోష్, తహసీల్దార్ మహేష్ కుమార్ ఉన్నారు.

# సిద్దిపేట గొల్లభామ చీరలకు... అంతర్జాతీయ ఖ్యాతి

-చేనేతకు బీఆర్ఎస్ హయాంలో పెద్దపీట..
-కార్మికులకు చేతినిండా పని కల్పించాం
-జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు సన్మానం





సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట గొల్లభామ చీరలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్ధిపేటలోని చేనేత సంఘాల అధ్యక్షులతో పాటు, 20 మంది చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. సిద్ధిపేటలోని సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్ధిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరు రాజనర్సు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండు భూపేశ్, సిద్ధిపేట జిల్లా చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్ తదితరులు చేనేత సంఘాల అధ్యక్షులు, కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించిందన్నారు. దీంతో చేనేత రంగంపై ఆధారపడిన కుటుంబాలకు చేతినిండా పని కల్పించడంతో పాటు, వలస బతుకులు, ఆకలి చావులు, ఆత్మహత్యలను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

**-గొల్లబామ చీరలకు ప్రపంచస్థాయి గుర్తింపు....**

సిద్ధిపేటకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన గొల్లభామ చీరలకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకురావడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవడంతో నెలకు సుమారు రూ.15 వేల వరకు గిట్టుబాటు కూలి లభించే పరిస్థితి ఏర్పడిందన్నారు. చేనేత సొసైటీలకు భారంగా మారిన క్యాష్ క్రెడిట్ బకాయిలతో పాటు చేనేత కార్మికుల రుణాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. చేనేత కార్మికుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని 50 ఏళ్లకే ఆసరా పథకం కింద రూ.2,016 పెన్షన్ అందించినట్లు వారు గుర్తు చేశారు. చేనేత రంగం కేవలం ఉపాధి కల్పించే రంగమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. సిద్ధిపేట గొల్లభామ చీరలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాముని రాజేశం, సిరిగాది బాలరాజు, వద్లకొండ శ్రీనివాస్, ఈ పాల్గొన్నారు.

# స్కూల్ ఫీజులపై తెలంగాణ సర్కార్ కొరడా

తెలంగాణ పత్రిక , (ఆగస్టు 7) హైదరాబాద్:

తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజులపై విద్యాశాఖ దృష్టి సారించింది. స్కూల్ ఫీజుల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తరగతుల వారీగా వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను ఎడ్యుకేషన్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని పాఠశాల యాజమాన్యాలను ఆదేశించింది. అదేవిధంగా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పట్టికను స్పష్టంగా ప్రదర్శించాలని విద్యాశాఖ సూచిం చింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఫీజుల వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఫీజుల వివరాలను ప్రదర్శించని పాఠశా లలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరిం చింది. నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసా రంగా ఫీజులు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకే ఏడాదికి రూ.30 వేల నుంచి లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు చెబుతు న్నారు. స్కూల్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాం కూడా తమ పాఠశాలలోనే కొనుగోలు చేయాలని కొన్ని యాజమా న్యాలు షరతులు విధిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి.




పుస్తకాలు, యూనిఫాంల పేరుతోనూ అదనంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల భారం రోజురోజుకూ పెరుగుతోందని తల్లిదం డ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర ఖర్చులు కలిపి పిల్లల చదువు మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోందని చెబుతు న్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వసూళ్లపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని తల్లిదండ్రులు కోరు తున్నారు. తమిళనాడు తరహాలో స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. తరగతుల వారీగా ఫీజుల వివరాలను ఎడ్యుకేషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు పాఠశాలల్లో ఫీజుల పట్టికను ప్రదర్శించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడంతో తల్లిదం డ్రుల్లో ఆశలు నెలకొన్నాయి. నిబంధనలు ఉల్లంఘించే స్కూళ్లపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో.. ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట పడుతుందా? తల్లిదండ్రులపై ఫీజుల భారం తగ్గుతుందా? అనేది చూడాలి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143